శతకాలు

భక్తి,జ్ఞాన,నీతి

వేంకటేశ్వర శతకము



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050015429

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు.

శ్రీ

వేంకటేశ్వరశతకము.

గ్రంథకర్త

విద్వాన్

మంథా రాయుడుశాస్త్రి

ఏ. వి. యన్. కాలేజి యాంధ్రోపాధ్యాయుడు

విశాఖపట్టణము.

ఇది

శ్రీశారదామకుట ముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడి

ప్రచురింపఁబడియె.

మొదటికూర్పు.

కాపీరైటు.] [వెల 0-3-0.

విజ్ఞప్తి.

ఆంధ్రభాషాభిమానులారా!

వైశాఖమండలంబున విరాజిల్లు విజయనగరం సంస్థానంబు నందుండు కల్లేపల్లి యను నగ్రహారంబస్మన్నివాసస్థలంబై తనరారుచుండు. కొట్టాము యను నగ్రహారంబుననుండు స్థానికోన్నత ప్రాథమిక పాఠశాలయందు నేనాంధ్రోపాధ్యాయుఁడనుగా నుండు సమయంబున నొక్కనాడు మన్మిత్రబృందముతోఁ గూడి తద్గ్రామోపాంతస్థగోస్తనీ నదీతీరంబున కేగి తత్తీరంబుననుండు నతిరమణీయంబగు నారామంబునఁ బ్రవేశించి యందు సాంద్రతరుచ్ఛాయాశీతలంబగు నొకసికతాతలంబునఁ గూర్చుండి నానావిధప్రసూనసౌరభసమన్వితంబులగు మందసమీరణంబులోలయ నతికుతుకంబున సంభాషించుచుండఁ బ్రసంగవశంబున నస్మత్సహోపాధ్యాయులగు సాగి జగన్నాథరాజుగారు నన్నుంగాంచి నీతిబోధకమగు నొక శతకంబును రచించి మాకానందంబొనగూర్పుఁడని నుడివిరి. అంత నేనారాజన్యునివాక్కులకెంతయు సంతసించి భాషాసేవ నొనర్చుట యుచితంబని తలంచి కొన్నిగ్రంథరాజములలోని నీతులను సంగ్రహించియొకశతకంబును రచించి వేంకటేశ్వరాభిధానంబును మకుటముగనుంచి దానిని దిరుపతి వేంకటేశ్వరున కంకితముగ నొనంగి మన్మిత్రులకు వినిపి ప వారానందించిరి. భాషాభిమానులరగు మీరు దీనిని నాదరింతురుగాక.

విశాఖపట్టణము,
9-12-34.

ఇట్లు బుధజనవిధేయుఁడు,
విద్వాన్
మంథా రాయుఁడుశాస్త్రి.

దైవతప్రార్థన.

ఉ॥ శ్రీసురశైలధీరు నిజ • సేవకచాతక నీలకంధరున్
భాసురమాని హృద్వనజ • భాస్కరుసంస్తుత సద్గుణాకరున్
దాసకదంబకోత్పల సు • ధాకరుఁదిర్పతి వేంకటేశ్వరున్
నే సతతంబు భక్తినతి • నిర్మల చిత్తుఁడనై స్మరించెదన్॥

గురుఁడు.

మ॥ వినుతాశేషసుశబ్దశాస్త్రవిదునిన్ • విఖ్యాతతర్కజ్ఞునిన్
ఘనసద్వ్యజ్ఝలవంశ సాగరవిధున్ • ఖ్యాతాంధ్రభాషానిధిన్
ధనసౌశీల్యశమాదియుక్తుఁజిన సీ • తారామ సత్పండితున్
బ్రణుతుల్సేయుచు నేనుమద్గురువరున్ • బ్రార్థింతు నశ్రాంత
మున్॥

జనని.

చ॥ నిరుపమసూనృత వ్రతకు • నిర్మలచిత్తకు నీతిసక్తకున్
హరిచరితానురక్తకు న • హర్నిశసంస్తుత శీలయుక్తకుం
బరమగుణప్రసక్తకును • మజ్జననయిత్రికిఁ బార్వతమ్మకున్
గరములుమోడ్చి మ్రొక్కెద వి • కాసమునన్కుఁడనైయజస్ర
ముగ్॥

జనకుఁడు

చ॥ అనవరతాబ్జనాభ చరి • తాదరుసూనృత వాక్యతత్పరు
న్ఘననిజవంశ ధర్మరతు • న్యాయగుణాన్వితునిందపోనిధి
న్వినయు దయాదిసద్గుణుని • నిష్కలుషాత్ముని సచ్చరిత్రు మ
జ్జనకుని బార్వతీశు నని • శంబు స్మరించెద మానసంబునన్॥

శ్రీ

వేంకటేశ్వరశతకము.

శ్రీకరసత్వమానుష వ
శీకరసంస్తుత సద్గుణౌఘ ర
త్నాకర భక్తలోక కుము
దాళి నిశాకర సేవకౌఘ శో
భాకర యాశ్రితాంబుజ ది
వాకరమర్దిత కాళియాఖ్య ద
ర్వీకర నీకు మ్రొక్కెదను వేడుకఁ
దిర్పతి వేంకటేశ్వరా॥ 1

చ॥ సుగుణపరీతుఁ డొక్కరుఁడె ♦ సూనుఁడు చాలుఁ గులంబుఁ
బెంపఁగాఁ। బొగడిత లేని నూఱుగురు ♦ పుత్త్రులు గల్గిననే
మి లాభమౌ। నిగనిగ ప్రజ్వరిల్లుటకు ♦ నిర్మల రత్నము చా
లుఁ గాంతిలే। ని గులకఱాలునూఱయిన ♦ నేర్చునె రంజిల
వేంకటేశ్వరా॥ 2

చ॥ పదుగురుగూడి యేకమయి ♦ పంతములాడు మహాబలా
ఢ్యులం। గదిసి బిడానఁ బట్టుకొని ♦ కట్టఁగ వచ్చును నిక్కవం
బుగా। ముదము వహించుచుంగటికి ♦ పోఁచలవన్నియు నొ
క్కటై త్రాడుగాఁ। గదిసిమదేభ రాజమును ♦ గట్టఁగఁ జాలవె
వేంకటేశ్వరా॥ 3

చ॥ కలుషవిహీనచిత్తునకుఁ ♦ గాంక్షను జెప్పినవిద్య యెంత
యో । సులువుగ వచ్చుచుండుఘన ♦ శోభవహించుచు నం
తకంతకున్ । దెలుపుగనున్న వస్త్రమునఁ♦ దేటగునెట్టిని రం
గు వేసినన్ । బలముగనద్దిదానికిని♦బట్టకయుండునె వేంకటే
శ్వరా॥ 4

చ॥ వలనగు వేళలన్నరుఁడు ♦ పట్టుగయత్నముచేయకున్నఁగా।
వలసినవస్తువెప్పుడును ♦ వానికిఁజిక్కదు తథ్యమేసుమీ।
యలసతనిద్రఁ జెందుసమ ♦ యంబున సింహమునోట జం
తువుల్ । చెలఁగితమంతఁదాముపడఁ♦ జేరునె చెప్పుమ వేంకటే
శ్వరా॥ 5

చ॥ పనివడిదుర్గుణుంగలసి ♦ పాయకయుండిన సజ్జనుండుతా। వె
నుకటి సద్గుణంబులను ♦ పీడివహించును దుర్గుణంబులన్।
వననిధిఁజేరియుండిన సరి ♦ వంతులుమాధురిపీడి పూర్తిగా।
నొనరఁగఁ దాల్పలేదెకదు ♦ నుప్పఁదనంబును వేంకటే
శ్వరా॥ 6

చ॥ నరపతికొల్వుకూటమున ♦ న్యాయమెనంగని దుష్టులున్న
నా।ధరణిపుఁ జేరరెవ్వరును ♦ దప్పకకీడగునన్న భీతిచే। గురు
తరగంధవృక్షమును ♦ గ్రూరభుజంగముచుట్టియున్ననా । స
రసకుఁ బోవునయ్యాజన♦సంతతులెన్నఁడు వేంకటేశ్వరా॥ 7

చ॥ తొలఁగక సజ్జనుండెపుడు ♦ దుర్జనసంఘముఁ జేరినన్విపత్తు
లనతఁడొందు నాతనిని ♦ దుర్జనుఁడందురు లోకులెల్ల స్వా।

స్థలమునువీడి హంసబక • సంఘములోపలఁ జేరియుండి
నన్। దెలియక కొక్కెరందురు గ • దే జనులందఱు వేంక
టేశ్వరా॥ 8

ఉ॥ పండితవర్య సన్నిధి న • పండితులందఱుఁ గాంతిహీనులై।
యుండుట నిక్కవంబు కదు • నుత్తమవిద్యను సంగ్రహిం
పమిన్। నిండుగనుండునట్టి రజ • నీపతిచెంతను గాంతిలేక
యే। యుండవె తారకాగణము • లూర్జితసద్గుణ వేంకటే
శ్వరా॥ 9

చ॥ మనమున జంకలేక యభి • మానముతోడ నరుండు జోలి
మా। లిన పనికేగినట్లయిన • లిప్సకులోపల నేనశించు మం।
తనమును వీడువానరము • దారువుమధ్య బాతిపెట్టుమే।
ఈనువడి నూడఁగాఁ బెటికి • కూలదేఱోలుచు వేంకటే॥ 10

ఉ॥ ఆశయనెంతప్రాప్తమగు • నంతె లభించునుగాని భ్రాంతిచే।
మేరువుఁ జేరఁబోయినను • మెండుగఁజిక్కదు ద్రవ్యమె
న్నడున్। వారిధిలోపలన్ ఘటము • బాగగముంచిన నంత
కంటెఁ ద। న్నీరముదానిలోనిమూడ • నేర్చునె చెప్పుము
వేంకటేశ్వరా॥ 11

ఉ॥ కష్టము లెన్ని వచ్చినను • గాంతను బుత్రిని వీడియున్న
నా। కష్టములన్ని మూర్చి కల • కాలముసత్యముపల్క శ్రే
యమగాఁ। గష్టములాత్రిశంకు సుతుఁ • గాఱియపెట్టినఁ బు

త్రుఁడీల్గినన్। భ్రష్టపదుండు తానయినఁ ♦ బల్కఁడె సత్య
ము వేంకటేశ్వరా॥ 12

చ॥ పరసతిబల్మినింగవయు ♦ భావముగల్గిన దుర్మదాంధుఁడౌ।
నరుఁడపకీర్తితోడు గను ♦ నాశనమొందుట నిక్కమేసు
మీ। దురితయుతుండు కీచకుఁడు ♦ ద్రౌపదినింజెఱఁబెట్టఁ
బోయి తా। నరయక దిక్కులేక ప్రళ ♦ యంబునుబొందఁ
డె వేంకటేశ్వరా॥ 13

ఉ॥ ఎంతబలాఢ్యుఁడైన వడి ♦ నెంతటికోపము తోడవచ్చినన్।
సుంతయుఁజేయఁడొప్పమిని ♦ సూటిగమ్రొక్కినవానికెప్పు
డున్। ఎంతయుఁ బొర్లి వచ్చు నది ♦ యించుకవంగిన తుంగ
గడ్డికా। వంతయుఁ గీడొనర్పక యె ♦ యట్టెతొలంగదె వేం
కటేశ్వరా॥ 14

చ॥ కడఁగుచు ద్యూతమాడఁ జనఁ ♦ గావలదెవ్వరికైన నాడి
నన్। దడయక యే నశించుఁ దమ ♦ ద్రవ్యచయంబులు ని
శ్చయంబుగాఁ। దొడరియుధర్మజుఁడా శకుని ♦ తోడనుధర్మ
జుఁడాడిజూదమున్। గడుసుస్వరాజ్యమున్విడచి ♦ కానలకే
గఁడె వేంకటేశ్వరా॥ 15

చ॥ కడుబలశాలినంచునతి ♦ గర్వము నొందుచునల్పమానవున్।
దుడుకునఁ జంపఁగాఁజనదు ♦ తోడగునాతఁడె దొడ్డవానికి
న్। వడిగనువచ్చి చిట్టెలుక ♦ పాశమునంబడు సింహరాజ
మున్। విడువఁగఁ జేయులేదెకడు ♦ వేడుకతోడను వేంక
టేశ్వరా॥ 16

చ॥ బలముఁ గానికార్యమును ♦ పాయముచేతను జేయఁగావ
గున్ । వలసినశక్తి లేమినొక ♦ వాయసమూగ్రిహమూనిపు
ట్టలో । పలమణిహార మొందిడును ♦ పాయముచేఁ దనగ్రు
డ్లమిం)గుకుం । దలినివధింపఁ జేయదెపు ♦ నాశముసొందఁ
గ వేంకటేశ(రా॥ 17

చ॥ అం యుక మెన్నఁడైనఁబర♦మార్థముగాఁ బనిదేవినై వఁదొం।
దర పడిచేసినన్మ్రుగుల ♦ నాశనమొఁదుట నిక్కమేసుమీ ।
యురణయుగంబుడీకొనుచు ♦ నుండఁగ మధ్యనుబడ్డయా
మిషో । త్కరమునుగోరిజంబుకము ♦ ధారుణిఁగూలదె వేం
కటేశ్వరా॥ 18

ఉ॥ అనిశముఁగీడుచేయునరుఁ ♦ డల్పుఁడెమైవను నేర్పుతోడ
వా । నిని వడిపీడకున్న యెడ ♦ నిర్భరకష్టములబ్బుఁ బ్రాణి
కిం । దన యరికాలిలోపలను ♦ నాటినముల్లొక యించుకై
నఁదాఁ । జ పడితీయకున్న యెడ ♦ బాధనుబెట్టదె వేంకటే
శ్వరా॥ 19

ఉ॥ వారకదైవభక్తులను ♦ బాధలఁబెట్టుదురాత్ముఁడత్యహం। కా
రముతోడ దైవతము♦గ్రక్కునఁగూలిచిపోఁచు భక్తులన్।
వారణరాజ మున్మకుల♦బాధలఁబెట్టెడు నక్రిరాజును। వ్రా
రిగ(దుంచిశౌరితన♦భక్తునిబ్రోవఁడె వేంకటేశ్వరా॥ 20

చ॥ జడమతియైనశిష్యునకు ♦ శ్రద్ధవహించుచుఁ జెప్పువిద్యయె।
న్నఁడును మనంబులోపలను ♦ నాటదు జ్ఞానములేకపోవు

టన్ । బుధములఁ దక్కువౌ చవిటి ♦ భూమినివిత్తులుచల్లి
యుండిన। న్వడిగఁ బండఁగఁగానిమఱి ♦ నాటునచెప్పుమ వేం
కటేశ్వరా॥ 21

ఉ॥ చాలఁగ దేనినోమిషను ♦ సజ్జనుమీఁదను బన్నుచుండి దు।
శ్శీలతదుష్టుఁడాతనికిఁ ♦ జేటొనగూర్చుటనిక్కువంబు శా।
ర్దూలముగడ్డలోపలను ♦దోయముఁద్రాగెనీ గొఱ్ఱెపిల్లపైఁ।
బోలనినింద మోపి పొరి♦పుచ్చిభుజింపదె వేంకటేశ్వరా॥ 22

ఉ॥ జ్ఞానముగల్గి విద్యలను ♦ గాంతనునేర్చెడిశిష్యునందు స।
మ్మానముగల్గియుండును సు♦మాగురుసత్తముఁ డన్నివే
ళలన్ । నూనముగానుఫల్గుణుఁడ ♦ నూనమనీషనువిద్యనే
ర్చుటన్। ద్రోణుఁడు సూపఁడేదయఁగు ♦ తూహలమొందు
చు వేంకటేశ్వరా॥ 23

ఉ॥ ఆదరమొప్పఁ గేశవుహృ ♦ దంబుజమందిడు భక్తవర్యునిన్।
వేదవలెన్నిపెట్టినను ♦ వీడునె యాతఁడు విష్ణుచింతనన్।
మోదముతోడఁ గేశవుని ♦ ముఖ్యముగాను భజింపుచుం
డు ప్ర। హ్లాదునవధింపఁ బూన నతఁ ♦ డచ్యుతుఁగొల్వఁడె
వేంకటేశ్వరా॥ 24

చ॥ పొగడితనొందు వంశమునఁ ♦ బుట్టినవానికిఁ గొన్నియేని
యున్ । సుగుణములుండు నిక్కముగ ♦ క్షుద్రగుణంబుల
వెన్నియుండినన్। నగదుచునుండు వ్యాఘ్రికి జ ♦ నించినపి
ల్లకు నిశ్చయంబుగాఁ। దగినది చారయొక్కటి ను ♦ దానికి
నుండదె వేంకటేశ్వరా॥ 25

చ॥ ఖలునకు సజ్జనుండు కడు ♦ గౌరవమొప్పఁగ బుద్ధులెన్ని
యో॥ పలుమరు చెప్పియుండినను ♦ బాయునె యాతఁడు దు
ర్గుణంబులన్॥ వలనుగఁ గండచక్కెరను ♦ వార్నిధిలో వలఁ
జాలవేచ్చగాఁ॥ గలిపిన సాగరుండు తన ♦ క్షారము వీడునె
వేంకటేశ్వరా॥ 26

చ॥ కులమున నొక్కరుండు సమ ♦ కూడిన యుక్కలి జ్ఞానవంతుఁ
డా॥ కులము ప్రసిద్ధి నింగనున ♦ కుంతిత తేజముతోడ నింటి
లో॥ పల నొక దీపమున్న యెడ ♦ బాగుగ నా భవనంబదంత
యున్॥ గలిత శుభాకృతింగడు ప్ర ♦ కాశము నొందదె వేం
కటేశ్వరా॥ 27

ఉ॥ సేవకుఁడెప్పుడున్ బ్రభుఁడు ♦ చెప్పిన కార్యములన్ని వేడు
కన్॥ గావరమంత యున్విడిచి ♦ కార్యగుణ లేక యొనర్పఁగా
వగున్॥ భావమునందు భక్తి విడి ♦ పంతమెలర్పఁగ సంత
సంబునన్॥ బావని రామకార్యములఁ ♦ బట్టుగఁ జేయఁడె వేం
కటేశ్వరా॥ 28

చ॥ వరుసగ ధీర పుంగవుఁడు ♦ బాధలు పెక్కులు పొందుచుండి
నన్॥ శరణనుజొచ్చువారలను ♦ సమ్మతిఁ బ్రోచుచునుండు స
త్కృపన్॥ సురపతిపుత్రుఁ డౌనరుఁడు ♦ శూరత యొప్పఁ
గఁ బోఁ కృష్ణుతో॥ శరణను జొచ్చనాగయుని ♦ జయ్యనబ్రో
వఁడె వేంకటేశ్వరా॥ 29

చ॥ సుజనులు తమ్ముఁ గష్టములు ♦ చుట్టఁగ ఖేదము పొందుచుం
డినన్॥ నిజముగ దీనపంక్తులకు ♦ నేర్పున సౌఖ్యములిచ్చు

చుందు ర్భూ | మిజములు సూర్యతేజమున • మెండగు బాధ
నుబొందుచుండినన్ | నిజముగ బాటసారులకు • నీడలనీ
యవె వేంకటేశ్వరా! 30

చ॥ విడువక శాస్త్రపాఠములు • పేర్మి నినేర్చినవాని నోటిలో |ను
డుగక చాలఁగాను సదు • యోచిత వాక్యములూరు నెప్పు
డున్ | ఎడపక పాఱుచుండు సెల • యేటను బాగుగఁదీయు చె
ల్మలో| నెడతెగకుండనీటి జల • లేవుగ నూరవె వేంకటే
శ్వరా! 31

ఉ॥ ఎంచక పాపసంఘమున • కించుకయేనియానందు నిచ్చినన్
సంచితపూర్వపుణ్యముల• సంతతులన్ని నశించుఁబూర్తిగాఁ|
గొంచెము రంధ్రమున్న యెడఁ • గుంభములోపలినీరు మె
ల్లగాఁ| నించుకయైన నుండకయె యేగుటచూడవె వేంక
టేశ్వరా! 32

ఉ॥ భామిని యెన్ని మాయలను • బన్నిన వానికిఁ జిక్కకుండ
నే| నేమము చేతనైనఁ గదు• నేర్పనదానిని వీడఁగావగున్|
గామినియా పరాధి నియ • గాధపుమాయల వెన్నొకన్నఁ
ధా | నీ మియునాకయాత్రవరుఁ • డేగుట చూడవె వేం
కటేశ్వరా! 33

ఉ॥ సారయుత ప్రశూరుఁడని • శంఖును శత్రువుచేయునా దిర|
స్కారముకించు కేనియును • సైరకమందుచునుండుఁ గోపి

నై । వారిజమిత్రు దృష్టి పరి ♦ వారము మీఁదను సోకినం
తనే । వారకసూర్యకాంత శిల ♦ పైకొని మండదె వేంకటే
శ్వరా॥ 34

ఉ॥ విద్యను నేర్వకుండినను ♦ వేషయుతుం గొనియాడుచుండి స।
ద్విద్యను నేర్చియున్న నపి ♦ వేకియటందురు వేషహీనునిన్ ।
హృద్యముగాను లేరనుచు ♦ నెందఱొ భాగ్యులవీడి బైట
కున్ । హృద్యుల వేశ్యలం గలిసి ♦ హీనత నొందరె వేంకటే
శ్వరా। 35

చ॥ ఉమగక దుర్జనుండు కడు ♦ నుద్ధతితోడను వచ్చుచున్నఁ
దా । నడఁగును మార్గమధ్యమున ♦ నాత్మసముద్ధతి వీడియె
వ్వుతున్ । గడువడి నబ్ధిలోనితర ♦ గల్మినుముట్టఁగ వచ్చి
మార్గముం । దడఁగవె యుద్ధతిన్విడిచి ♦ యాక్షణమందున
వే కటేశ్వరా॥ 36

చ॥ అనయము పుణ్యకార్యముల ♦ నాదరమొప్పఁగ శ్రద్ధతో
డఁ జే । సినయెడఁ బాపసంఘములు ♦ శీఘ్రముగా మటుమా
యమౌను గు। ర్వనిలము వీచినట్టియున ♦ నంబుదసంతతు ల
న్నికంటికిన్ । గనఁబడకుండ దూరముగ ♦ గ్రక్కునఁబోవ
వె వేంకటేశ్వరా॥ 37

చ॥ కలతను బొందియుండినను ♦ జ్ఞానమునంతటి వీడియుండి
నన్ । మలినము లేక స్వచ్ఛముగ ♦ మారును చిత్తమునుం
చివాక్కులన్ । కలుషము నొందియుండు నుద ♦ కంబులయ్యుందు

గు బంకచేత ని। ర్మలముగ నుండ లేదె యతి ♦ మాన్యచరి
త్రుఁడ వేంకటేశ్వరా॥ 38

చ॥ అతిబలశాలియైనఁదన♦యుండను దోఁడు నరుండు లేనిచోఁ। న
తులితకార్యసంచయము ♦ లన్నియుఁ గావు మటెన్ని చెప్పి
వన్ । బలగము వీర్యముండినను ♦ బక్షయుగంబును వీడి
యున్న నే। గతి వినువీధియందెగురఁ ♦ గల్గును జెప్పుమ వేం
కటేశ్వరా॥ 39

ఉ॥ ఆతత పుణ్యకార్యముల ♦ నాదృతి నెవ్వరు చేయుచుందు
రో। పాతక సంఘ మెప్పుడును ♦ వారలనంటదు భీతియా
టచే। భాతిగ నెప్పుడున్మృగుల ♦ బైకొని మండెడు నగ్ని దేవు
నిన్ । భీతియొకింత లేక చెద ♦ వేడుకఁ బట్టునె వేంకటే
శ్వరా॥ 40

ఉ॥ భూతలమందు జాఱిపడి ♦ పోయిన సజ్జనుఁ డాస్థలంబునన్ ।
భీతినడంగకుండ నతి ♦ వేగముతోడను బైకి లేచు ను। ర్వీ
తలమందు జాఱఁగను ♦ వేసినకందుక మాత్రణంబునన్ ।
ప్రాతిశయంబునం గదుర♦యంబున లేవదె వేంకటేశ్వరా॥ 41

చ॥ పెనిమిటు లెందునున్నను వి ♦ వేకము మీఱ నదెట్టులైనఁ
ద। ధ్వనితలు భక్తితోడఁ దమ ♦ భర్తల సన్నిధి కేగఁగా న
గున్। వననిధిచాల దూరమున ♦ వర్తిలుచుండిన నెట్టులైన
వా। హినులు సముద్రసన్నిధికి ♦ నేగుటచూడవె వేంక
టేశ్వరా॥ 42

చ॥ అనవరతంబు మర్త్యుఁ డధి ♦ కాశను బొందుచు నున్నదా
నితోఁ । దనియక యుండినట్లయినఁ ♦ దప్పక యున్నది పో
వునేటి వం । తెనఁబడిపోవు కుక్క తన ♦ నీడనుజూచి భ్ర
మింపనేట నో॥ టనునిడికొన్న మాంసము త ♦ టాలునజాఱ
దె వేంకటేశ్వరా॥ 43

చ॥ అరయక దుష్టమానవుల ♦ కాదర మొప్పఁగఁ దావునిచ్చు న।
ప్పూరుషుని మాటిమాటికిని ♦ మోదుచునుందురు లోకులె
ల్లరున్ । ఇరవును మత్కుణంబులకు ♦ నెంచక యిచ్చినయ
ట్టిమంచమున్ । బురపురఁబొక్కి మానవులు ♦ మోదక యుం
దురె వేంకటేశ్వరా॥ 44

ఉ॥ క్రూరత సజ్జనుం జెఱుపఁ ♦ గోరెడు క్రూరుఁడు దారుణంబు
గాఁ । బోరొనగూడి తానె చెడి ♦ పోవును దైవము లేమినా
పెసన్ । ఊఁకపాండుపుత్రులను ♦ యోధనుఁడట్టులఁ జేయ
నెంచి దు। ర్వారరణంబు లోపలను ♦ వాఁడిలఁగూలఁడె వేం
కటేశ్వరా॥ 45

ఉ॥ మిక్కిలిఖిన్నుఁడౌ నరుఁడు ♦ మిత్రుఁడు వచ్చిన వానిఁజూ
చి తా। గ్రక్కున సంతసించుఁ గద ♦ కాంతివహించుచువం
తకంతకున్ । నిక్కము చూవె యట్లగుట ♦ నీరజమిత్రుని జూ
డఁగాన తా। గ్రక్కునఁ బంకజంబతి వి ♦ కాసము నొందదె
వేంకటేశ్వరా॥ 46

చ॥ విరతముతండ్రియున్ గురుఁడు ♦ నెవ్వనఁ జెప్పెడి కార్య
ముల్ సమా। దరమునఁ జేయఁగావలయుఁ ♦ దత్సుతశిష్యు

లు తప్పకుండ దా।శరథియుఁ గృష్ణుఁడున్ క్రమముల♦సంతసమొం
దుచు వారికార్యముల్। పరగునఁ జేసియిర్వురును ♦ స స్తు
తిసొందరె వేంకటేశ్వరా॥ 47

ఉ॥ మానము గల్గువార లభి ♦ మానముతోడను గార్యసంఘ
ముల్। పూనికఁ బట్టుపీడక యె ♦ పూర్తిగఁ జేయుచు నుందు
రెప్పుడున్। మానక దేవదానవులు ♦ మంథరపర్వత మంబు
రాశిలో। నూనికతో మథింపరె య ♦ నూనబలంబున వేం
కటేశ్వరా॥ 48

చ॥ సతత మొకించుకేనియును ♦ సద్గురుశిక్షను బొందకుండినన్।
వితతగుణాఢ్యుఁడైన నువి♦వేకముగల్గి ప్రకాశమొందఁడా।
తతమతి శిష్యుఁడెంతయును ♦ దవ్యమునుమ్ము మోదీయవా
క్యముల్। రతనము సానబట్టక యె ♦ రంజిలనేర్చునె వేంక
టేశ్వరా॥ 49

చ॥ పురుషుఁడు శత్రువీరుల స ♦ మ్మూలముగా వడిఁజంపకున్న
నే। సరణిని నైన నారిపులు ♦ చాలఁగ బాధలఁ బెట్టుచుందు
రా। యరులగు రాహుకేతువుల ♦ హుంకృతితోడను సూర్య
చంద్రులన్। దరుణముచూచి బాధలను ♦ దార్కొని పెట్ట
రె వేంకటేశ్వరా॥ 50

చ॥ వినుతకులంబునందుఁ బ్రభ ♦ వించు నరోత్తముఁ డించుకే
నియుం। దినుటకు లేకపోయినను ♦ నీచపుటన్నము మెక్కఁ
డెప్పుడున్। అసితము తిండిలేక కడు ♦ నాకటసోలుచును

న్న జీర్ణమా । తృణమును మేయఁ బాల్పడునె ♦ దీనతఁ గేస
రి వేంకటేశ్వరా॥ 51

ఉ॥ చానలకెప్పుడుం జనవు ♦ చాలఁగనీయఁగఁ గూడదిచ్చినన్ ।
జ్ఞానములేని వారలయి ♦ కాంతుల వంచెదరల్ప బుద్ధిచే ।
హీనపుబుద్ధిచే దశర ♦ థేశుఁడు కైకకు స్నేహమియ్యనా ।
మానిసియాతని న్వెతల ♦ మధ్యను ద్రోయదె వేంకటే
శ్వరా॥ 52

చ॥ మనమున నన్యవీర్యపరి ♦ మాణము నెంచక ప్రజ్ఞ బాడున ।
మ్మనుజుని గర్వ మొందెడుఁ గడు ♦ మాయఁగఁ జేయుచునుం
డు గంధమాదనమున కేగుచుం బధిని ♦ దర్పములాడెడు భీ
ము గర్వభంజన మొనరింపఁడే హనుమ ♦ సంతసమొందుచు
వేంకటేశ్వరా॥ 53

ఉ॥ కూరిమితోడ ఘాతకుఁడు ♦ క్షుద్రుని సంస్తుతి చేయుఁగాని స ।
త్పూరుషు మెచ్చఁడెన్నఁడును ♦ మోదముతోడను బంక
యుక్తపూ । వారిని వున్న దానినభి ♦ వర్ణనముం బొనరించు పది
ప । న్నీరము నెప్పుడుం బొగడ ♦ నేర్చునె చెప్పుము వేంక
టేశ్వరా॥ 54

ఉ॥ క్రూరునకెన్ని ధర్మములు ♦ కూరిమిఁ జెప్పిన వాతఁడెప్పు
డుఁ । దారుణకోపయుక్తుఁడయి ♦ ద్రోహము పీడకయుంట
తథ్యమా । క్షీరములిచ్చి పెంచినను ♦ సీతకృతి నెప్పుడుఁ జూపు
చుండునా । క్రూర సరీసృపంబు తన ♦ క్రూరత మానునె వేం
కటేశ్వరా॥ 55

ఉ॥ కాంతుని వీడియుండినను ♦ గాననసీమల బాధలొందిన న్।
స్వాంతమునందు భార్యతన ♦ స్వామినిగొల్చిన ఖ్యాతిగాం
చు ద్వీ। పాంతరమందు నున్నను మ ♦ హాటవినున్ననుగొ
ల్చిరామునిం। గాంతలమిన్న సీతకడు ♦ ఖ్యాతిని గాంచదె
వేంకటేశ్వరా॥ 56

చ॥ పరమగుమాధురిం గులుకు ♦ పల్కులచేతను మూర్ఖచిత్త
మే। తరుణమునందునైన విధి ♦ తంబుగరంజిలజేయఁ గష్ట
మౌ। సరసిజనాళతంతువుల ♦ సంతతిచేతను గట్టవచ్చు
నా। ద్విరదము నెన్నఁడైన నతి ♦ భీతిని బొందక వేంకటే
శ్వరా॥ 57

ఉ॥ ఈతఁడె గొప్పదాతయని ♦ యెవ్వరు నెచ్చటఁజెప్పకుండఁ
బ్రఖ్యాతగుణౌఘకీర్తులు ను ♦ ద్యాగగుణంబును జాటునం
తటఁ। ఆతతమల్లికాకుసుమ ♦ మందఱికిచ్చట నున్నదం
చు స।ద్వ్యాతవిదూరదేశగత ♦ వాసనదెల్పదె వేంకటేశ్వరా॥

ఉ॥ శూరుఁడనంచు ముందుగను ♦ శూరతబింకములాడి విద్వి
ష। ద్వారముఁ గాంచి వెన్కకును ♦ బాఱినవానికి నవ్వుబా
టులౌ। క్రూరులఁ గౌరవాధములఁ ♦ గూల్చెదనంచును బ
ల్కి పిమ్మటన్। వారలగాంచి యుత్తరుఁడు ♦ పాఱఁడె భీతి
ని వేంకటేశ్వరా॥ 59

చ॥ సతతము నీతియుక్తుఁడయి ♦ సత్యముపల్కెడు మర్త్యపుం
గవున్। వితతబహూకృతిం జనులు ♦ వేడ్కధరింతురు శీర్ష

మందు నా। తతసుతసౌరభంబును సు ♦ దారమృదుత్వము
నొందుపువ్వు సం।తతి జనులుత్తమాంగమునఁ ♦ దాల్పక
యుందురె వేంకటేశ్వరా॥ 60

చ॥ గురుతరసజ్జనావళిని ♦ గ్రూరుఁడు బాధలఁబెట్టుచుండ హా।
త్వరితను జేసి వేఁడొకఁడు ♦ సాయము చేయును నిష్ఫలంబు
గన్। పరుసగనుండు గేహములఁ ♦ బావకుఁడెంతయుఁ గా
ల్చుచుండఁ జూ। తురిమెఱయుం బ్రభంజనుఁడు ♦ తోడ్పడ
కుండునె వేంకటేశ్వరా॥ 61

చ॥ దురితహరద్వి నాయకు చ ♦ తుర్థిదినంబున నెంచకుండఁ జ।
దువఁగనుఁట్టి పూరుషుఁడు ♦ నూనముగా నపనిందఁబొందుఁ
దా। నరయఁగ చిన్నికృష్ణుఁడు సు ♦ ధాంశుఁ క్షీరమునందుఁ
జూచి యా। తరుణమునందె నిందలను ♦ దప్పక పొందఁడె
వేంకటేశ్వరా॥ 62

చ॥ కులమును జెప్పకుండఁ దనకోర్కెలభింపఁగ దాఁచియుంచి
నన్। నిలకడమీఁదనే తెలియు ♦ నిక్కముగాఁ గలరూప
దంత వి। ద్యలఁగొనఁ గర్ణుఁ డన్వయము ♦ నాభృగుపుత్రు
ని చెంతదాచినం। దెలియఁగలేదె యాతనికి ♦ నిక్కపు
మార్గము వేంకటేశ్వరా॥ 63

చ॥ అనవరతంబు బీదలగు ♦ నట్టిమనుష్యులు దివ్యకాంక్షచే।
ధనముగలాని చెంతకును ♦ దప్పక చేరెద రన్నివేళలన్। ఘు

నరసకాంత్రతోడుతను ♦ గప్పలు తెప్పలుగాను గూడియే ।
యనువుననైనఁ జేరవె జ♦లాశయ మున్వడి వేం॥ టేశ్వరా॥

చ॥ వినుతినిగాంచు పండితులు ♦ వేరనిగన్గొన బుద్ధిపుట్టినన్ । ఘ
నసభలోఁ బరీక్షలను ♦ గాంక్షను జేసినఁ దేట తెల్లమౌఁ । గ
నకవు మంచిచెడ్డలను ♦ గన్గొననెంచిన గీటురాతిమీఁదను
నొకగీటు గీచినను ♦ దప్పక తేలవె వేంకటేశ్వరా॥ 65

చ॥ పలుమరు శాస్త్రిముల్ చదివి ♦ బాగుగఘర్షముచేయకుండి
నన్ । ఫలితముతోనుగాని మది ♦ జక్కఁగనాటవుబాట
లోపలం । బలువురుమానవుల్ పడియు ♦ మారులు పోవ
కయున్న బాగుగా । నలుగునె తోవయెన్నఁడయి ♦ సన్ను
ణానన్నుత వేంకటేశ్వరా॥ 66

చ॥ పడసి సమస్తవిద్యలను ♦ బండితుఁడైనను గార్యముండి
నన్ । విడుచుట మంచిమార్గమతి ♦ వేగముతోడనుదక్క
పండితుం । బెడఁగగు మానికంబుతల ♦ మీఁదనురంజిలు
చున్నఁ గుండలిన్ । జడియక యెవ్వరైనఁదమ ♦ సన్నిధి
నుంతురె వేంకటేశ్వరా॥ 67

ఉ॥ కూరిరునకెప్పుడుంజనవు ♦ కూరిమినెక్కువ యిచ్చియున్న
న । వ్వారిగవానివల్లఁబలు♦ బాధలు పొందుదురెల్ల మాన
వుల్ । కారముగల్గు సున్నమది♦కంబుగఁ దమ్మలమందురా
చినన్ । నోరులు పొక్కకుండునె మ ♦ నుష్యులకెల్లను వేం
కటేశ్వరా॥ 68

చ॥ కలిత కుతూహలంబునను ♦ గాంక్షవహించుచుం గోరకుండ దా । తలువెనుముందుచూడకయె ♦ ద్రవ్యమునిచ్చెదరర్థి కోటికిన్ । జలధరసంతతుల్మనకు ♦ సస్యపుంబంక్తికిం గోర కుండఁగన్ । సలిలమునీయలేదెకదు ♦ సంతసమొందఁగ వేంకటేశ్వరా॥ 69

ఉ॥ మానకదుష్టకార్యముల ♦ మర్త్యుఁడు చేయుఁగ వచ్చునింద, త । న్మానముఁ దూల్చియయ్యది క్ష ♦ మాస్థలినుండును సుస్థిరంబుగాఁ । బూనికతోడ రుద్దినను ♦ బుట్టమునంబడు చీకి మచ్చ తాఁ । గానఁగవచ్చుఁగాని మఱి ♦ గన్పడకుండున వేంకటేశ్వరా॥ 70

చ॥ పతులు దరిద్రులైయుచిత ♦ వస్త్రముగట్టఁగ లేక యుండినన్ । సతులు స్వభర్తలం గలిసి ♦ సమ్మతినుండినఁ గల్గుసద్గతుల్ । పతియు దరిద్రుఁడౌనటంచు ♦ వస్త్రము గట్టఁగ లేకయున్నఁ । ద । త్సతిదమయంతి వానిదరి ♦ సమ్మతినుండదె వేంకటేశ్వరా॥

ఉ॥ ఎంతధనాఢ్యుఁడైనఁ దగ ♦ నింతుల నిర్వురఁ బెండ్లియాడి నన్ । బంతముతోఁ బరస్పరము ♦ వారలుపోరుదు రింటిలో పలన్ । సంతతభూతియౌ శివుఁడు ♦ చండికగంగను బెండ్లియాడ నా । యింతులు దుష్టవాక్యముల ♦ నెంతయుఁ బోరరె వేంకటేశ్వరా॥ 72

చ॥ ఇతరుల మానసంబులకు ♦ హింసయొనర్పక యుంచు కేని యున్ । సతతము స్వీయకార్యములఁ ♦ జక్కఁగఁ జేసికొనంగ

యుక్తమా । అతిమృదుపుష్పసంతతికి ♦ హానియొనర్చక త
న్మరందమున్ । గుతుకముతో మిళిందములు । గ్రోలుచునుం
డవె వేంకటేశ్వరా । 73

ఉ। పండితవేషమొక్కరుఁడు ♦ బాగుగ వేయఁగవచ్చు సత్సభా ।
మండలమందుఁ బండితుల ♦ మధ్యను బల్కఁగఁ జాలకట్టమా ।
నిండుగ సింహరూపమును ♦ నేర్పునఁ దాల్చెడి గ్రామసింహ
ము । ద్దండ గభీరరావమును ♦ ధాటిగఁ జేయునె వేంకటేశ్వరా ।

చ। వలనుగ నొక్కరుండు సభఁ ♦ బండిత వేషము వేసియేమియున్ ।
బలుకక యుండినట్లయినఁ ♦ బండితుఁ డందురు మర్త్యులాత
నిన్ । ఎలమి రసాలపాదపము ♦ నెక్కెడి కాకము కూయకున్న
లో । కలుగని యెంచరామదిని ♦ గోకిలయంచును వేం
కటేశ్వరా । 75.

చ। మనమున నెంచకుండ నొక ♦ మర్త్యుఁడు జారులవీధి కేగనా ।
మనుజుని జారుఁడందురు సు ♦ మా జనులందఱుఁ దాటిచెట్టుం
క్రిం । ద నొకఁడు పాలు త్రాగినను ♦ దప్పక కల్లును ద్రాగెనం
చును । తనిపయి నిందమోపరె ము ♦ దంబున లోకులు వేంక
టేశ్వరా । 76.

చ। బిరబిర లేచి యొక్కరుఁడు ♦ భీతియొకింతయు లేక సన్మునీ ।
శ్వరుల తపంబులం జెఱుప ♦ సాగిన నప్పుడె నాశమొందు నీ ।
శ్వరుని తపోవిధానమును ♦ సాహసవృత్తిని బాడుచేయ నా ।
స్మరుఁడు వినాశమచ్చటను ♦ జయ్యనఁ బొందఁడె వేంకటే
శ్వరా । 77.

చ॥ సమముగ మర్త్యపుంగవుఁడు ♦ శ్రద్ధవహించుచు సర్వశబ్ద
శా । స్త్రముతగ నేర్చియున్న యెడఁ ♦ దప్పులు నొప్పులుఁగా
నవచ్చు దీ । పము ఘవనంబునన్ని గుల ♦ బాగుగ వెల్గుచును
న్నఁ గంటికిన్ । క్రమముగ నన్ని వస్తువులుఁ ♦ గన్పడకుండు
నె వేంకటేశ్వరా॥ 78

చ॥ నిరతము భక్తితోడుతను ♦ నీచుఁడు సజ్జనుఁగూడియున్న
సు । స్థిరగుణసంచయంబులు ను ♦ శీలత యబ్బును వానికె
ప్పుడున్ । బరిమళయుక్త పుష్పమును ♦ బాయక యెప్పుడు
నుండునారకున్ । వరద, తదీయదివ్యతమ ♦ వాసనయబ్బ
దె। వేంకటేశ్వరా॥ 79

చ॥ పరమగుణఁట్టి ప్రజ్ఞగల ♦ పండితతల్లజుఁడైన రాజు సా। దర
మునఁ జూడకున్న యెడఁ ♦ దానుట్రికాళము నొందఁ డెన్నఁ
డున్ । సురుచిరరత్నరాజ మల ♦ సూర్యుని తేజము సోకకు
న్న నే। కరణిని బ్రజ్వరిల్లు గురు ♦ కాంతివహించు దు వేంక
టేశ్వరా॥ 80

చ॥ తెలివిగలాని మానసము ♦ తీరున వేడ్కగురుండు చెప్ప
వి । ద్యల నవివేకిమానసము ♦ సాదరమొప్ప గ్రహింపలే
దు ని। ర్మలమగు మానికంబువలె ♦ మాన్యముగాఁ బ్రతిబిం
బ సంహతిన్ । మెలకువతోడఁ జేకొనునె ♦ మృత్తికపిండము
వేంకటేశ్వరా॥ 81

చ॥ తరుణవయస్కలంచు సత ♦ తప్రథితోల్బణ వేషలన్ ను
వో । హారలను వేశ్యలంగలియు ♦ నన్నరుఁడాపదలొందు నె

ప్పుడున్ । వరరుచిఁ గల్గునా ముసిఁడి ♦ పండును వేడుకతో
భుజించినన్। బురుషుఁడు తద్విషంబునను ♦ మోసమునొం
దఁడె వేంకటేశ్వరా। 82

చ॥ అనిశము పండితోత్తముని ♦ యండను జేరి నివసించుచున్న నా।
తనిఘనపాండితింజడుఁడు ♦ తథ్యముగాఁ గొనజాలఁ డెప్పుడు।
న్వనజముచెంత దర్దురము ♦ నారతముండిననైనఁ దత్సువా।
సనమునగ్రహింపవానికిని ♦ సాధ్యమె యెన్నఁడు వేంకటే
శ్వరా। 83

ఉ॥ జాయలు భక్తితోడఁ గడు ♦ సంతసమొందుచునుండి భర్త
లన్ । బాయక నిత్యమున్న యెడ ♦ వారలు గాంతురు ఖ్యాతి
చాలఁగా । ఛాయయు హస్కరున్విడక ♦ చంద్రిక పూర్ణసు।
ధాంశు నిత్యమున్ । స్వాయతకీర్తి నొందనెడ ♦ బాయక యుం
డవె వేంకటేశ్వరా। 84

చ॥ ధనమును గోరు యాచకులు ♦ ద్రవ్యముగల్గిన వారిరాకకై
యనవరతంబుఁ దాము పర ♦ మాదృతిఁ జూతురు నిశ్చయం
బుగా । వనధర వారిధారలను ♦ వారక కోరెడు చాతకాళి
తా । ననయము మబ్బురాకలకు ♦ నాదృతిఁ జూడదె వేంక
టేశ్వరా। 85

చ॥ ఉపకృతి జేయనెంచునరుఁ ♦ డోపికతోడను సంచరించి యే।
నెపముననైనఁ జేయఁగద ♦ నేరువుమీరఁ బరోపకారమున్।
దపనుఁడు సంచరించి సత ♦ తంబును బ్రాణులకెల్లఁ బూర్తి

గా । నుపకృతిఁజేయ చుండఁడె యు♦నూనముదంబున వేంక
టేశ్వరా॥ 86

ఉ॥ ఆకలిఁగొన్నవారలకు ♦ నన్నము పెట్టఁగలేక పూర్తిగా।నా
కలిలేనిమానవుల ♦ కన్యాది పెట్టిననేమిలాభమా! చేకొని
వాడియున్నవరి ♦ చేలకువర్షముసీయుకుండ ర। త్నాకర
మందునింప జల ♦ దాళికిలాభమె వేంకటేశ్వరా॥ 87

ఉ॥ కూరునిమైత్రి ముందుగను♦గొప్పగఁ గన్పడుచుండి పిమ్మ
టన్। సారెకు నారెకున్నిగుల ♦ చాలఁగఁ దగ్గును నిక్క
వంబుగా। భూరితరంబుగా మొదటఁ ♦ బొద్దుటఁగన్పడు నీ
డలన్ని వి। స్తారము నీడపొట్టిగను ♦ దగ్గక యుండునె వేంక
టేశ్వరా॥ 88

ఉ॥ తమ్మునితోడ వైరమమి ♦ తంబుగఁబూనిన నాతఁడట్టెరో।
షమ్మున నన్నగుట్టతని ♦ శత్రులతోడను జెప్పుచుండుఁ జం।
తమ్మున రావణుండు తన ♦ తమ్మునితోఁగలహింపవాఁడు
కోరి। ధమ్మున గుట్టురామునకుఁ ♦ దప్పక తెల్పఁడె వేంకటే
శ్వరా॥ 89

ఉ॥ కూరునవెన్ని దౌష్ట్యములు ♦ గూడిననాచెడు వర్తనంబు
లన్। ధారుణినాథుఁడెప్పుడును ♦ దప్పక తీర్చుచు నుంటత
ధ్యమా। దారువు నెన్నివంకరలు♦దాల్చిని యున్ననువా
నినన్నిటిన్। దీరుగఁ బొయ్యిమందుచును ♦ దీర్పక యుండు
నె వేంకటేశ్వరా॥ 90

ఉ॥ దాతధనంబు నర్థులకు ♦ దానము చేసి పరిక్షీణుఁడైన నా। దా
తయె యంతకంతకు ను♦దారతవన్నెను గాంచు నెప్పుడున్।
రాతను సానపట్టఁగను ♦ రత్నము చాలఁగఁ దగ్గిపోయినన్।
ఖ్యాతిని గాంచలేదె యతి♦కాంతివహించుచు వేంకటేశ్వరా॥

చ॥ అతిశయమూని మానవుఁడ ♦ హంకృతితోడను బైకి లేవఁ
గా। నతని మదంబు వేఱొకఁడ ♦ హంకృతితోడ నడంచు విం
ధ్య ప। ర్వతము మహోద్ధతిం బెఱిగి ♦ భాస్కరచంద్రు
ల కడ్డు వచ్చు సం। గతిఁ గని దాని గర్వము న ♦ గస్త్యుఁ డడం
పఁడె వేంకటేశ్వరా॥ 92

చ॥ ఉరుతరభాగ్యరాశి తన ♦ కున్నదియంచును గర్వమొందు
చున్। బరులఁ బరాభవింప నవ ♦ మానము గల్గక యున్నె వా
నికిన్। సిరులదొలంగి ద్వైతవనిఁ ♦ జేరిన పార్థులఁ గేళి చేయఁ
గా। నరిగి పరాభవంబిభపు ♦ రాధిపుఁడొందఁడె వేంకటే॥ 93

చ॥ ధనమును జాలలోభమున ♦ దానము చేయక తామసైత
మున్। దినకరయె కూడఁబెట్టినను ♦ దీసి హరింతురు చోరులె
ప్పుడో। పనివడి చాలఁగాను మధు ♦ పంబులు తేనెను గూ
డఁబెట్టిన్। మునువరులేగి దాసిగొని ♦ పోవక యుందురె
వేంకటేశ్వరా॥ 94

చ॥ కడిమిని దుర్జనుండు తన ♦ కార్యముఁ దానెగవేర్చుకొంట
కై। యుడుగి యనంతరంబు దుర ♦ హంకృతితోడను తే
చు మీదికిన్। బడయఁగఁ గోరి తోయమును ♦ వంగిన యేత

మహంతరంబు తా। నడఁకువవీడి మీఁదికిన ♦ నాదృతిలేవదె
వేంకటేశ్వరా॥ 95

చ॥ వారిజనేత్రి సచ్చరణ ♦ పంకజసంతత సేవచేత సం। సారము
భక్తులెల్లరును ♦ జయ్యనదాటుచు నుందురెప్పుడున్। దారు
ణభంగ నక్రభయ ♦ దంబగు వార్థిని నావనెక్కియు । వ్వా
రిగ దాటకుండుదురె ♦ పంచజనుల్వడి వేంకటేశ్వరా॥ 96

ఉ॥ పోరిదివహించు దుర్జనుని ♦ ముందఱబుద్ధుల వెన్ని చెప్పినన్।
గాదనుఁగాని యాతనికి ♦ జ్ఞానముగల్గదొకించుకేని యున్।
మోదముతోడుతం జెవిటి ♦ ముందఱ శంఖముఁజాలగట్టిగా।
నూదిన దానివల్ల ఫల ♦ ముండునె చెప్పుము వేంకటేశ్వరా॥

చ॥ సురుచిర రూపముండినను ♦ సూనృత వాక్య విహీనుఁడౌట
చేఁ। బురుషుఁడొకప్పుడేనియును ♦ బూజ్యతనొప్పఁడు కాఁ
డ దెట్లనం। బరిమళహీనకింశుక ను ♦ మంబుసపర్యకు నర్హ
మౌనె సుం। దరతరరక్తవర్ణమును ♦ దాల్చిననయ్యది వేం
కటేశ్వరా॥ 98

చ॥ వితత దిగంతకీర్తి నభి ♦ వృద్ధిని బొందఁదలంచునట్టి భూ। ప
తిపరిపంథిసంఘమును ♦ బాహుబలశక్తి నడంపఁగావలెన్। స
తతము నబ్జబాంధవుఁడు ♦ చండగభస్తులచేత ధ్వాంత సం।
హతినడఁగించి యభ్యుద♦ముందుచునుండడె వేంకటేశ్వరా॥

చ॥ సతతము ధీరపుంగవుని ♦ శతృవుబాధలు కొట్టుచున్న ధీ। ర
తను వహించుఁగాని మఱి ♦ తత్సమయ నొందక యుండునా

తేఁ డా। తతజవసత్వ నిస్వనయు • తంబుగ వాయువు వీవఁ
జొచ్చినన్ । ధృతిచెడియద్రిరాజము చలించున యొన్నఁ
డు వేంకటేశ్వరా। 100

చ॥ పరమమనీషులౌ సుకవి • వర్యులవేడద భక్తితోడ శ్రీ। కర
మగు నేను జేయు శత • కంబున నొప్పులనే గ్రహింపఁగాని
రుపమదుగ్ధనీరములు • నిర్మలమౌనొక పాత్రనుండ నా। ద
రమున హంసక్షీరమును • దానుగ్రహింపదె వేంకటేశ్వరా।

చ॥ స్థిరతరబుద్ధితోడుత వి • ధేయుఁడనై ప్రతిపద్యమందు నీ।
సరసపవిత్రనామమిడి • సచ్ఛతకంబును బూర్తిచేసి యా।
దరమున నీకు నంకితము • తప్పక యిచ్చితి స్వీకరించి నన్। గ
రుననుబ్రోవనీవు తగఁ • గావుమతిర్పతి వేంకటేశ్వరా। 102